ప్రజాశక్తి
గురువారం 21 ఆగస్టు 2025 5
కర్నూలు

మృత్యు కుంట....

- ఆరుగురు చిన్నారులను కబలించిన నీటికుంట
- కన్నీటి సంద్రమైన చిగిలి గ్రామం • మృతులంతా 5వ తరగతి విద్యార్థులు

మృతదేహాలను వెలికి తీస్తున్న గ్రామస్తులు

ఐదో తరగతి చదువుతున్న చిన్నారులు పాఠశాల వదిలిన తర్వాత ఈత కోసం వెళ్లారు. నీటి కుంటలోకి దిగారు. లోతు తెలియకపోవడంతో బురదలో ఇరుక్కుపోయారు. నీటిలోకి దిగని ఓ చిన్నారి ఇంటికి పరుగెత్తుకెళ్లి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. వారు వచ్చేలోపు విద్యార్థులు మృతి చెందారు. ఈ దుర్ఘటన ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

వివరాలు మెయిన్‌లో

ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు

- ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి • ఇళ్ల పట్టాలకు భూమిని గుర్తించండి • జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

భూముల సర్వేకు సంబంధించి ఫిర్యాదులు వస్తే తహశీల్దార్లు, సర్వే శాఖ అధికారులు పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లతో పలు రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్‌కు వచ్చే అర్జీలలో 80 నుండి 85 శాతం వరకు రెవెన్యూ శాఖకు సంబంధించిన అర్జీలే ఉంటాయన్నారు. ఇందులో ప్రధానంగా రీ సర్వే సమస్యలతో పాటు, సర్వేయర్ లు ఫీల్డ్ కు వెళ్లడం లేదని, చెప్పకుండా సర్వే చేస్తున్నారని, సర్వే చేసేందుకు డబ్బులు అడుగుతున్నారని సర్వేయర్లపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు ప్రజలతో ఏ విధంగా ప్రవర్తిస్తున్నారని, పరిష్కారం సంతృప్తిగా ఉందా, ఎండార్స్‌మెంట్ ఇస్తున్నారా లాంటి అంశాలపై ఐవిఆర్‌ఎస్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ సేకరిస్తున్నారన్నారు. ఆర్‌డిఒ కర్నూలు కార్యాలయం, సి.బెళగల్, గోనెగండ్ల, కోడుమూరు తహశీల్దార్ల కార్యాలయాలపై ప్రజల నుండి వ్యతిరేక స్పందన వచ్చిందన్నారు. ఈ విధంగా ఎందుకు నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వచ్చిందని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆడిట్‌చేసే సమయంలో ఎండార్స్‌మెంట్ ఇవ్వకుండా అర్జీలను క్లోజ్ చేసినట్లు గమనిస్తే, వారిపై నివేదిక పంపాలని, తదనుగుణంగా మండలాల్లో సోమవారం రోజున నిర్వహించే గ్రీవెన్స్‌లో యావరేజ్ గా 2, 3 అర్జీలు వస్తాయని, వాటిని ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసి సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వకుండా ఉంటే ఎలా అని కలెక్టర్ తహశీల్దార్లను ప్రశ్నించారు. వచ్చే వారం నుండి ఐవిఆర్‌ఎస్‌లో ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఇప్పటినుండి ప్రతి శుక్రవారం నిర్దేశించిన మండలంలో గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమం గురించి ప్రజలకు తెలిసేలా టామ్‌టామ్ వేయించాలన్నారు. జాయింట్ ఎల్‌పిఎంకు సంబంధించి పరిష్కార ప్రక్రియ నిదానంగా జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అంశంపై సిసిఎల్ఎ సమీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ ప్రక్రియను డ్రైవ్‌మోడ్‌లో చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించి గవర్నమెంట్ ల్యాండ్ ఎంత, పట్టా భూమిఎంత, జెన్యూన్‌గా ఎన్ని చేయాలి, వాటికి అప్లికేషన్స్ తీసుకున్నారా అన్న విషయాలపై కలెక్టర్ సమీక్షించారు. సెప్టెంబర్ ఆఖరిలోపు ఈ ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. రెగ్యులరైజేషన్ స్కీంకింద అభ్యంతరాలు లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించాలన్నారు. ఇవి పెండింగులో ఉండకూడదని కలెక్టర్ సబ్ కలెక్టర్, ఆర్‌డిఒలను ఆదేశించారు. పలు ప్రభుత్వ ప్రాజెక్టులకు సంబంధించి ల్యాండ్ అలియనేషన్ పెండింగ్ లేకుండా భూమిని కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్‌ఒ సి.వెంకటనారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, అజయ్ కుమార్, కర్నూలు ఆర్‌డిఒ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్‌డిఒ భరత్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్ లు, మండల సర్వేయర్ లు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

వచ్చే వారం నుండి 'పల్లెకు పోదాం'

గ్రామాల్లో సమస్యల పరిష్కారం కోసం వచ్చే వారం నుండి 'పల్లెకు పోదాం' వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహణపై 80 మంది పల్లెకు పోదాం స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలలో ఒకసారి పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించామన్నారు. ఇందుకోసం 80 మంది జిల్లా అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామని కలెక్టర్ పేర్కొన్నారు. ముందు రోజు రాత్రి మాత్రమే ఏ గ్రామానికి వెళ్లాలి అనే సమాచారాన్ని అధికారులకు తెలిపామన్నారు. ఉదయం 8:30 కు గ్రామానికి చేరుకొని ఆ గ్రామానికి సంబంధించిన పాఠశాలలో ప్రార్థన కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. పల్లెకు పోదాం కార్యక్రమం సందర్భంగా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలు ఏ విధంగా అమలవుతున్నాయి. అర్హులు ఎవరైనా మిస్ అవుతున్నారా, పాఠశాలలు, అంగన్వాడి సెంటర్లు హాస్పిటల్, హాస్టల్ తదితర ప్రభుత్వ సంస్థలు ఎలా పనిచేస్తున్నాయి, తాగునీరు పరీక్షిస్తున్నారా, సక్రమంగా సరఫరా అవుతోందా, ప్రజలకు వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇళ్ళ నిర్మాణాలు ఎలా సాగుతున్నాయి, రోడ్ల సదుపాయం, మధ్యాహ్న భోజనం ఎలా ఉంది, పారిశుధ్య కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి తదితర అన్ని అంశాలు పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ మేరకు అన్ని శాఖలకు సంబంధించి చెక్ లిస్ట్ లాగా ప్రొఫార్మాలు తయారు చేశామని, ఆయా గ్రామాల్లో ఉన్న సమగ్రమైన పరిస్థితులన్నీ ఆ ప్రొఫార్మాలో పొందుపరచాల్సి ఉంటుందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రొఫార్మాలను సాఫ్ట్వేర్‌లో రూపొందించామని, గ్రామాలను విజిట్ చేసిన తర్వాత ఇందులో వివరాలను అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తదుపరి ఈ సమస్యలను పరిశీలించి ఆయా శాఖల ద్వారా తగిన పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెలా 80 గ్రామాల చొప్పున ఆరు నెలలకు జిల్లాలోని అన్ని గ్రామాలను విజిట్ చేసే విధంగా కార్యక్రమాన్ని రూపొందించామని కలెక్టర్ తెలిపారు. పల్లెకు పోదాం కార్యక్రమం ద్వారా విలేజ్ డెవలప్‌మెంట్ ప్లాన్ తయారవుతుందన్నారు. ప్రణాళికా బద్ధంగా గ్రామాలను అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు ఎంపిడిఒలు తమ తమ టీములతో స్పెషల్ ఆఫీసర్ వెంట వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని మొక్కుబడిగా కాకుండా గ్రామాలకు మంచి చేయాలన్న సంకల్పంతో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఆస్పరిలో పంట పొలాలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

వర్షాలతో దెబ్బతిన్న పంటలు

- నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలో కురిసిన అధిక వర్షాలకు పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వలగొండ గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఎం జిల్లా బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని రైతులు సాగు చేసిన పత్తి, టమోటా, ఉల్లి, మిరప, కంది పంటలు వర్షాలకు పూర్తిగా మునిగిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారులు తూతూమంత్రంగా రోడ్డు పక్కన ఉన్న పొలాలను మాత్రమే పరిశీలించారని, గ్రామంలో ఉన్న పొలాలను పరిశీలించకుండా వెళ్లిపోయారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. రైతులు నష్టపోయిన పంటలకు పరిహారం ఎకరాకు రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి జిల్లాలోని మండలాల్లో ఎక్కడైతే అధిక వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయో ఆ మండలాల్లో రెవెన్యూ అధికారులు పంట పొలాల వద్దకు వెళ్లి పరిశీలించి నివేదిక పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రెవెన్యూ అధికారులు తక్షణమే మండలంలోని యాటకల్లు, తంగరడోణ, తురువగల్లు, తోగలగళ్లు, ములుగుందం, బనవనూరు, కైరుప్పల, వలగొండ, పుటకలమర్రి, ముత్తుకూరు, ఐనేకల్లు, శంకర బండ, చిరుమాన్ దొడ్డి, బిణిగేరి, చిగిలి తదితర గ్రామాల్లో పత్తి కాయలు నల్లగా మారి పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉందన్నారు. తక్షణమే నష్టపరిహారం ప్రకటించాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు. సిపిఎం మండల కార్యదర్శి బాలకృష్ణ, గ్రామ శాఖ కార్యదర్శి పురుషోత్తం, మాజీ సర్పంచి నాగరాజు, రైతులు భాస్కర్, భీమేష్, నాగరాజు, ఆంజినేయ, రాముడు పాల్గొన్నారు. **దేవనకొండ** మండలంలోని పాలకుర్తి, కరివేముల, తెర్నేకల్లు గ్రామాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు రాధాకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ.50 వేల చొప్పున పరిహారం అందజేయాలని కోరారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్న నేపథ్యంలో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు పంట పొలాలను పరిశీలించి సమాచారాన్ని ప్రభుత్వం అందజేయాల్సి ఉండగా మొక్కుబడిగా నివేదికల పంపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పత్తి, కంది, ఆముదం, వేరుశనగ, కూరగాయల పంటలు అధిక వర్షాలతో నీటి మునిగాయని, చాలా పంటలు కుళ్లిపోయాయని తెలిపారు. సిపిఎం మండల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు మహేంద్ర, సుధాకర్, రవీంద్ర, నాగేంద్ర, మాదన్న, ఖాజా, ఆనంద్ పాల్గొన్నారు.

అభివృద్ధికి నోచని పందిపాడు గవర్నమెంట్ కాలనీ

- కాలనీలో పర్యటించిన సిపిఎం ప్రతినిధి బృందం
- మంచినీళ్లు, రోడ్లు, కాలువలు నిర్మించాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని పందిపాడు గవర్నమెంట్ కాలనీలో గత 20 సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఆ ప్రభుత్వం పేరు పెట్టుకుంటూ ఉంటున్నారే తప్ప అక్కడ కనీస వసతులు కల్పించాలనే ధ్యాస లేదని సిపిఎం నాయకులు విమర్శించారుఉ. బుధవారం పందిపాడు గవర్నమెంట్ కాలనీలో సిపిఎం ప్రతినిధి బృందం పర్యటించింది. సిపిఎం నగర కార్యదర్శి టి.రాముడు, జిల్లా కమిటీ సభ్యులు వై.నాగేష్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కె.సుధాకరప్ప నగర కమిటీ సభ్యులు ఎం.భాస్కర్, బికె రామకృష్ణ, జె శ్రీనివాసులు అక్కడ ఉన్న కాలనీవాసులతో కలిసి పర్యటించారు. సిపిఎం నగర కార్యదర్శి టి రాముడు మాట్లాడుతూ 2009వ సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే ఎంఎ. గఫూర్ కృషి ఫలితంగా 52 ఎకరాల భూమిని సేకరించి 2500 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. ఆ తర్వాత సిపిఎం కృషి ఫలితంగా జిరాక్స్ ఇళ్ల పట్టాలు సాధించుకున్నారన్నారు. అప్పటి నుంచి ప్రభుత్వాలు మారుతున్నా మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. రోడ్లు కాలువలు లేనందువల్ల వర్షం పడిందంటే వర్షం నీరు వరదలా ప్రవహిస్తూ ఖాళీ ప్లాట్లలో నీళ్లు నిలబడిపోయి పాములు, తేళ్లు ఇళ్ళలోకి వస్తున్నాయని అన్నారు. ఇక్కడ కాపురం ఉంటున్న ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని అన్నారు. వీధిలైట్లు కూడా వెలగడం లేదని అన్నారు. మొత్తం కాలనీ రోడ్లు అన్ని బురదమయమై బయట ఉన్న వాళ్ళు బయటే ఇంట్లో ఉన్నవాళ్లు ఇంట్లోనే ఉండాల్సి వస్తుందని తెలిపారు. కాలువలు గాని మంచినీళ్ల పైపులైన్ గాని ఇంతవరకు వేయలేదని తెలిపారు. వర్షం వచ్చిందంటే విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం మానే యాలని, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, బయటికి వెళ్లే పరిస్థితి ఉండద న్నారు. ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో అక్కడ ఉన్న ప్రజలను సమీకరించి మున్సిపల్ ఆఫీసు ముందు ఆందోళన చేస్తామని హెచ్చరిం చారు. కాలనీవాసులు అయ్యన్న, మల్లేశ్వరి, అరుణ పాల్గొన్నారు.

కాలనీలో పర్యటిస్తున్న సిపిఎం బృందం

12 వార్డులో పర్యటిస్తున్న సిపిఎం ఓల్డుసిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్ , తదితరులు

12వార్డులో పార్క్ ఏర్పాటు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

12వ వార్డులో వడ్డె గేరి ప్రాంతంలో సిపిఎం బృందం పర్యటించింది. సిపిఎం నగర కార్యదర్శి ఎం.రాజశేఖర్ , నాయకులు అబ్దుల్ దేశాయ్, మహమ్మద్, మూస, సిద్దయ్య ,చాంద్ బాషా, వేణు, దేవ, స్వామి వార్డు పర్యటన చేశారు. ముఖ్యంగా చాలా సంవత్సరాల నుండి స్కంద డబరా వీధుల మధ్య మున్సిపాలిటీ స్థలాన్ని కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఆ స్థలాలను వారు కావలసిన మనుషులను ఇవ్వాలనుకున్నారని తెలిపారు. డబరా వడ్డగేరి కడక్‌పుర ప్రాంతంలో (11.12 వార్డులలో నివాసం) ఉన్న ప్రజలకు పిల్లలకు పెద్దలకు ఆహ్లాదకరమైన స్థలం ఎక్కడా లేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు గుర్తించి ఆ స్థలాన్ని మున్సిపాలిటీ పార్క్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

కోడుమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా సుగుణమ్మ

-వైస్ చైర్మన్‌గా ఎల్లప్పనాయుడు
-20 మందితో కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి-కోడుమూరు

పి ఎల్లప్పనాయుడు

ఆకెపోగు సుగుణమ్మ

కోడుమూరు మార్కెట్ యార్డు నూతన చైర్మన్‌గా ఆకెపోగు సుగుణమ్మను నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం జిఒ ఆర్‌టి నెంబర్ 729ని విడుదల చేసింది. 20 మందితో నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో గౌరవ చైర్మన్‌గా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరితో పాటు వైస్ చైర్మన్‌గా పొట్టెన్నగారి ఎల్లప్ప నాయుడును నియమించింది. మరో 17 మందిని సభ్యులుగా నియమించారు. ఆకెపోగు సుగుణమ్మ కుటుంబం మొదటి నుంచి టిడిపి సీనియర్ నాయకుడు, కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి ముఖ్య అనుచరులుగా ఉంటూ వస్తున్నారు. ఆమె భర్త ఆకె పోగు జయన్న సర్పంచుల సంఘం కోడుమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా, బి.తాండ్రపాడు గ్రామ సర్పంచిగా సేవలందిస్తూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ కుటుంబం సేవలను గుర్తించి ఈ పదవిని సుగుణమ్మకు అవకాశం కల్పించారు. ఆ కుటుంబంలో నుంచి ఆమె తొలిసారి రాజకీయ రంగప్రవేశం చేస్తున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, కెడిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డికి, ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి కృతజ్ఞతలు తెలిపారు.

అల్లర్లు, గొడవల జోలికి వెళ్లకండి

-వీకర్ సెక్షన్ కాలనీలో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ -కర్నూలు డిఎస్‌పి బాబు ప్రసాద్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అల్లర్లు గొడవలకు వెళ్లకుండా పోలీసులను సంప్రదించాలని కర్నూలు పట్టణ డిఎస్‌పి జె.బాబు ప్రసాద్ అన్నారు. కర్నూల్ డిఎస్‌పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు నాల్గవ పట్టణ సిఐ విక్రమ సింహా , కర్నూలు సబ్ డివిజన్ సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది కలిసి కర్నూలు నాల్గవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్స్, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో తనిఖీలు నిర్వహించారు. కౌన్సిలింగ్ చేశారు. కర్నూలు డిఎస్‌పి అక్కడి ప్రజలతో మాట్లాడారు. కర్నూలు పట్టణంలో రాత్రి , పగలు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఎక్కడైనా ఎవరైనా గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాల్సిన భాద్యత ప్రజలపై ఉందన్నారు. పోలీసులకు సమాచారం అందిస్తే విచారణ చేస్తామన్నారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు పిల్లలు అలవాటు పడితే వారి భవిష్యత్తు గురించి ఆలోచించాలన్నారు. కేసుల్లో ఇరుక్కొని జీవితాలు జైలు పాలై నాశనం చేసుకుంటారన్నారు. ఎవరైనా గంజాయి, సారా వంటివి విక్రయాలు చేసినా , గొడవలు పడినా పోలీసులకు దృష్టి కి తీసుకురావాలన్నారు. అందరూ బుద్ధిగా జీవించాలన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడినా, కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు. ఈ కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్‌లో కర్నూలు పట్టణ సిఐలు విక్రమసింహా, శ్రీధర్, శేషయ్య, పార్థసారథి, మహేశ్వరరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వీకర్ సెక్షన్ కాలనీలో కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ అనంతర కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న డిఎస్‌పి

ఫ్లోరోసిస్‌పై అవగాహన అసరం

కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం నెరవాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జాతీయ ఫ్లోరోసిస్ నివారణ ,నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఫ్లోరోసిస్ వలన కలిగే సమస్యలపై ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్ అవగాహన కల్పించారు. ఫ్లోరోసిస్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. తాగడానికి, వంట వండడానికి నీరు ముఖ్యమని, నీటిలో మంచి సూక్ష్మ పోషకాలు ఉంటాయని, అవి తగినంత మోతాదులో నీటిలో ఉంటే మనకు సమస్యలు రావన్నారు. అవి తగినంత లేకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఒక లీటర్ మంచి నీళ్ళలో 1.5 మిల్లీ గ్రామ్స్ కంటే యెక్కువ ఉంటే మనకు ఫ్లోరోసిస్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఫ్లోరోసిస్ అనే వ్యాధి వలన దంతాల మీద అడ్డంగా పసుపు రంగు గీతాలు యేర్పడుతాయని , దంతాలు గోదుమ రంగులో ఉండడం, చిగుల్లా మధ్య నల్లగా ఉండడం, చాక్ పీసు రంగులోకి మారి, దంతాలు గుంటలు గుంటలుగా యేర్పడి దంతాలు పిప్పి పళ్లుగా తయారవుతాయని తెలిపారు. మనం తినే ఆహారం సరిగా నమలలేక పోతారని, దీని వలన తల నొప్పి రావడం, దంతాలకు రంధ్రాలు పడడం వలన సరైన పోషకాహారం తీసుకొనలేరన్నారు. ఇలాంటి వారు టూత్ పేస్ట్ ను బటానీ గింజంతా మోతాదులో తీసుకోవాలని, ఉదయం రాత్రి నిద్ర పోయేముందు రెండు పూటలా బ్రష్‌తో కడుక్కోవాలని తెలిపారు. ఆహారం తీసుకున్న తరువాత నోరును నీళ్ళతో పుక్కిలించుకోవాలని , నిల్వ చేసిన జంక్ ఫుడ్ తినడం వలన ఆరోగ్య సమస్య వచ్చే అవకాశం ఉందని తెలిపారు. హై ఫ్లోరైడ్ టూత్ పేస్ట్ , నిల్వ ఉండే చిరు త్తిళ్ళు, శీతల పానీయాలు, రెడీమేడ్ చిప్స్, ప్యాకేజెడ్ ఆహార పదార్థాలలో అధికంగా ఫ్లోరైడ్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు శర్మ, ,ఆరోగ్య కార్యకర్త సరళ, మహేశ్వరి ఆశా కార్యకర్త మెహరున్నిసా , ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

టిజి కాలనీ రోడ్డు ప్రమాదాలకు నిలయం

-వెంటనే రోడ్డు, కాలువలు నిర్మించాలి
- వృద్ధులు, వికలాంగులు, అనాథ పిల్లలను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు శివారు లో జి పుల్లారెడ్డి కాలేజీ సమీపంలో టిజి కాలనీకి వెళ్లే రోడ్డు శిథిలమై ప్రమాదాలకు నిలయంగా మారిందని, సమీప కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు చరిత, రాజేశ్వరి, హర్షవర్ధన్ రెడ్డి, బాలమ్మ, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పిపిఎస్ఎస్ ప్రతినిధి బృందం స్థానికులతో కలిసి ఆ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగు నీరు, వర్షం నీరు రోడ్డుపై నిలిచి గుంతలు కనిపించక వృద్ధులు పిల్లలు కిందపడి గాయాల పాలవుతున్నారని తెలిపారు. ఎన్ని అర్జీలు ఇచ్చినా ఎవరూ స్పందించడం లేదని అన్నారు. ఈ ప్రాంతంలో వికలాంగుల పాఠశాల, అనాథ పిల్లల ఆశ్రమంతో పాటు విద్యా సంస్థలకు, శివుని దేవాలయం, ఆర్‌డిఒ ఆఫీసులకు వెళ్లే ప్రాముఖ్యత గల ఈ రోడ్డు నిర్మించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు వెళ్లే సమయంలో తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని తెలిపారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకొని రోడ్డు, కాలువలు నిర్మించి వృద్ధులు పిల్లలు ప్రమాదాలకు గురికాకుండా ఆదుకోవాలని కోరారు. ఈ పర్యటనలో స్థానిక కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు ఎర్రిస్వామి, నాగేంద్ర మద్దిలేటి, పిపిఎస్ఎస్ ప్రతినిధులు సివి.వర్మ ఎండి యూనివర్స్ ఎస్.అన్వర్ బాష పాల్గొన్నారు.



రోడ్డు దుస్థితిని పరిశీలిస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు

స్థాయి సంఘ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ బివై. రామయ్య

నగర ప్రగతే లక్ష్యం

-మేయర్ బివై. రామయ్య
-రూ.4 కోట్ల అభివద్ధి పనులకు స్థాయి సంఘం ఆమోదం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగర సమగ్ర ప్రగతే లక్ష్యంగా అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ మేయర్ బివై. రామయ్య తెలిపారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. మొత్తం 12 తీర్మానాలు, రూ.4 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ పి.విశ్వనాథ్, సభ్యులు మునెమ్మ, షేక్ అహ్మద్, నారాయణ రెడ్డి, సాంబశివరావు, వై.వెంకటేశ్వర్లు, అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్, ఎంఇ మనోహర్ రెడ్డి, ఆర్‌ఒలు జునైద్, ఇశ్రాయేలు, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ మంజూరు బాష, సినియర్ అసిస్టెంట్ జిఎం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి- వెల్దుర్తి : వెల్దుర్తి మండలంలో 150 మంది వికలాంగుల పింఛన్లను తొలగించడాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వై.నగేష్ తీవ్రంగా ఖండించారు. వెల్దుర్తితో నగేష్, నాయకులు రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వికలాంగులను డాక్టర్లు పేరు చెప్పి సదరం సర్టిఫికెట్లో తక్కువ పర్సంటేజ్ ఇచ్చారని అసలైన అర్హులైన వికలాంగుల పింఛన్లను వెల్దుర్తి మండలంలో 150, కర్నూలు జిల్లా వ్యాప్తంగా 5250 పింఛన్లను తొలగించడం అంటే వికలాంగుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న ప్రేమ ఏమిటో అర్థం అవుతుందని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ముఖ్యంగా వెల్దుర్తి మండలంలో 70 నుండి 80 శాతం అంగవైకల్యంతో ఉన్న వారి పింఛన్లను సైతం తొలగించారని తెలిపారు. ఇదే విషయాన్ని అంగవైకల్యంతో బాధపడుతున్న వికలాంగులు ఎంపిడిఒల దృష్టికి తీసుకు వస్తే మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి సదరం సర్టిఫికెట్లో అంగవైకల్య శాతం ఎక్కువ ఉన్నట్లు తీసుకువస్తే పునరుద్ధరిస్తామని చెబుతున్నారన్నారు. ముందు పింఛన్లను తొలగించి ఆ తర్వాత మీ అంగవైకల్య శాతం ఎక్కువ ఉన్నట్టు నిరూపించుకోండి లేదా పింఛన్లు వదులుకోండి అన్నట్లు ప్రభుత్వ అధికారుల వైఖరి, ప్రభుత్వ వైఖరి ఉందని తెలిపారు. మల్లి, సుధాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వై.నగేష్

నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు, నాయకులు

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం

- రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రైతులకు సరిపడ యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.లింగన్న విమర్శించారు. బుధవారం మండలంలోని పెద్దహరివాణం గ్రామంలోని బస్టాండ్ వద్ద రైతులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎరువుల కోసం కార్యాలయం వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేంది కూటమి ప్రభుత్వమేనని నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని చెప్పారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. వరి నాట్ల సమయంలో ఎరువులు అందించకపోవడంతో నాట్లు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. పంట దిగుబడిలో నూ ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తుతున్నాయని చెప్పారు.

వికలాంగులపై ప్రభుత్వం వివక్ష : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఆలూరు

విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

ఏడాదిగా రాష్ట్రంలోని అర్హులకు పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా ఉన్న వికలాంగుల పింఛన్లను తక్కువ శాతం సాకుతో కూటమి ప్రభుత్వం వికలాంగులపై వివక్ష చూపుతోందని ఎమ్మెల్యే బి.విరుపాక్షి తెలిపారు. జిల్లాలో 5,250 పింఛన్లను తొలగించడం బాధాకరమన్నారు. బుధవారం ఆలూరులోని ఆర్అండ్బి గెస్ట్‌హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల నిండిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పింఛను ఇస్తానని ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీఇచ్చారని తెలిపారు. కొత్త పింఛన్లు ఇవ్వకపోగా ఉన్న పింఛన్లు తొలగిస్తున్నారని విమర్శించారు. ఎక్కడ రూ.6 వేలు ఇవ్వాల్సి వస్తుందోనని ఉన్న ఫలంగా అర్హులైన వికలాంగులకు పింఛను తొలగించడం విడ్డూరమన్నారు. తొలగించిన వికలాంగులకు ప్రభుత్వం తిరిగి పింఛన్లు ఇవ్వాలని, లేకపోతే వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. వైసిపి మండల కన్వీనర్ మల్లికార్జున, కో కన్వీనర్ వీరేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు అవసరం

- మున్సిపల్ ఛైర్పన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ

ప్రజాశక్తి - ఆదోని

వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా వాతావరణంలో చోటు చేసుకున్న ప్రతికూల మార్పుల వల్ల జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ సి.హెచ్.లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ తెలిపారు. బుధవారం మున్సిపల్ సమావేశ భవనంలో కౌన్సిలర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అక్టోబర్ వరకు ఎక్కువ రోజులు నీరు నిలవడం వల్ల దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతాయని, నీటిని బ్లీచింగ్ చేసి పంపి బ్లీచింగ్‌లో క్లోరినేషన్ చేయించాలని తెలిపారు. ఈనెల 27 నుంచి వినాయక మండపాలు ఏర్పాటు అవుతాయని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా డస్ట్ బిన్‌లు ఉపయోగించాలని చెప్పారు. అన్నదానం ఉంటుందని, మండపాల వద్ద ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని కౌన్సిలర్ బాలాజీ కోరారు. రోజువారీగా వ్యర్థాలను తొలగించి శుభ్రం చేసి పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కౌన్సిలర్ ఉస్మాన్, ఫయాజ్ కోరారు. భక్తులు ఇబ్బందులు పడకుండా మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉండాలని వైస్ ఛైర్మన్ మహ్మద్ గౌస్ తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్య సూచించారు. వైస్ ఛైర్మన్ నరసింహులు, కౌన్సిలర్లు లక్ష్మీదేవి, చలపతి, అశోక్, డిప్యూటీ ఇంజినీర్ గోవిందు, చలపతి, రామ్మూర్తి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ సందీప్, రెవెన్యూ ఆఫీసర్ నాసిర్ హుస్సేన్, ఆర్ఐ షేక్షావలీ, నాయకులు కిశోర్, రహిమాన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చైర్మన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ

పింఛన్ల తొలగింపుపై వికలాంగుల ఆక్రోశం

- ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా - డిప్యూటీ ఎంపిడిఒతో వాగ్వాదం

ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న వికలాంగులు

ప్రజాశక్తి - గోనెగండ్ల

పింఛన్ల తొలగింపుపై వికలాంగులు ఆక్రోశం వెళ్లగక్కారు. బుధవారం ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నాకు చేపట్టారు. డిప్యూటీ ఎంపిడిఒతో వాగ్వాదానికి దిగారు. అర్హులై ఉండి పింఛన్లు కోల్పోయిన వారు, వైకల్యం శాతంలో భారీగా కోతకు గురైన వారు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అర్హత సర్టిఫికెట్లు పొందిన ఏళ్ల తరబడి పింఛన్లు పొందుతూ ఉంటే నిజమైన శారీరక వైకల్యం కలిగిన వారిని అనర్హులుగా ఎలా తొలగిస్తారంటూ డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయనతో వాగ్వాదానికి దిగారు. అర్హత కలిగి పింఛన్లు రద్దయిన వారు నోటీసులు పొంది రీ అసెస్‌మెంట్ కోసం దరఖాస్తులు చేసుకొని తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించుకుని పింఛన్లు పొందే అవకాశం ఉందని సర్ది చెప్పారు.

పింఛనే ఆధారం

- శాంతన్న, గోనెగండ్ల

నా పేరు శాంతన్న. నాకు ఎడమ చేయి, ఎడమ కాలు పనిచేయవు. నాకు సెరిబ్రల్ పాల్సీ ఇన్ఫెక్షన్ కింద 77 శాతం శాశ్వత వైకల్యం ఉన్నట్లు సర్టిఫికెట్ మంజూరు చేశారు. అప్పటి నుంచి నేను పింఛను పొందుతూనే ఉన్నాను. ప్రస్తుతం నిర్వహించిన రీ మెడికల్‌లో నన్ను వికలాంగుల పింఛనుకు అనర్హుడిగా గుర్తించి పింఛను రద్దు చేశారు. ఏ పనులు చేతకాని నాకు, నా కుటుంబానికి పింఛనే ఆధారం. నా పింఛను పునరుద్ధరించాలని అధికారులను వేడుకుంటున్నాను.

అప్పీలు చేసుకోవాలి

- డిప్యూటీ ఎంపిడిఒ అనంతశయన

వికలాంగుల పింఛన్లు రద్దయినట్లు నోటీసులు అందుకున్న వారు అర్హత ఉందని భావిస్తే సంబంధిత సచివాలయంలో ఈకేవైసీ చేయించుకుని ఆ నోటీసుకు పాత సదరం సర్టిఫికెట్లను జతపరచి ఎంపిడిఒ కార్యాలయంలో అప్పీలు చేసుకోవాలి. వారికి తిరిగి సదరం స్లాట్లను బుక్ చేసి తిరిగి మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించి, పింఛను పునరుద్ధరించుకునే అవకాశం ఉంది.

పోలియో బారిన పడినా పింఛను తొలగించారు

నా పేరు సూర్యపోగు ప్రేమ్ కుమార్. మాది హెచ్.కైరవాడి గ్రామం. నాకు చిన్నప్పుడు కుడి కాలుకు పోలియో సోకింది. నేను గతంలో ప్రభుత్వం నిర్వహించిన సదరం క్యాంపునకు హాజరై అన్ని పరీక్షలు చేయించుకొని 56 శాతం శారీరక వైకల్యం ఉన్నట్లు వైద్యులు సర్టిఫికెట్ ఇవ్వడంతో అప్పటి నుంచి పింఛను పొందుతున్నాను. ప్రస్తుతం నిర్వహించిన రీ మెడికల్‌లో నా వైకల్యం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నట్లు నిర్ధారించి నా పింఛను రద్దు చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాకు పింఛనే ఆధారం. అధికారులు స్పందించి నా పింఛను పునరుద్ధరింపజేయాలని కోరుతున్నాను.

అక్షర జ్ఞానం అందరికీ అవసరం

- ఎంపిడిఒ వరలక్ష్మి

ప్రజాశక్తి - హాలహర్వి

అక్షరం నేర్చుకుని వాటిని అందరికీ పంచడం వల్ల అక్షర జ్ఞానం పెరుగుతుందని ఎంపిడిఒ వరలక్ష్మి తెలిపారు. బుధవారం శ్రీశక్తి భవనంలో 'ఉల్లాస్ అక్షర ఆంధ్ర' మండల స్థాయి వాలంటీర్లకు శిక్షణ నిర్వహించారు. ఎపిఎం నాగార్జున అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ విద్యను నేర్పించాలని, అక్షరాభ్యాసంలో వెనుకబడిన మండలంగా హాలహర్వి ఉందని, వాలంటీర్ల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం వయోజన విద్య కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఒక్కొక్కరు పదిమందికి విద్యను నేర్పించాలని కోరారు. అనంతరం ఉత్తమ పంచాయతీ అవార్డుకు ఎంపికైన సర్పంచి మల్లికార్జునను వెలుగు సిబ్బంది సన్మానించారు. అనంతరం నూతనంగా పైపులైన్ ద్వారా తాగునీటి కుళాయిని వెలుగు కార్యాలయంలో ప్రారంభించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ప్రతాప్, కోఆర్డినేటర్ రమణయ్య, ఎంఇఒ ఈరన్న, సర్పంచి మల్లికార్జున, మాజీ ఎంపిటిసి ఉమాకాంత్ స్వామి పాల్గొన్నారు.

పద్ధతి మార్చుకోవాలి

- బిజెపి నాయకులపై మీనాక్షి ఫైర్

ప్రజాశక్తి - ఆదోని

మాట్లాడుతున్న మీనాక్షి నాయుడు

కూటమి ప్రభుత్వంలో సింహ భాగం టిడిపి ఉందన్న విషయాన్ని బిజెపి నాయకులు మరిచి వ్యవహరిస్తున్నారని, పద్ధతి మార్చుకోకపోతే ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కొంటారని టిడిపి ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని రాజరాజేశ్వరి ఆలయ సమీపంలో నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజరాజేశ్వరి ఆలయం విషయాన్ని బిజెపి నాయకులు వివాదం చేసి పబ్బం గడుపుకునే చర్యలకు దిగడం తగదన్నారు. ఆలయానికి సంబంధించిన రూ.100 కోట్ల ఆస్తి ఉందని ఆరోపణ చేయడం సమంజసం కాదని, ఆ ఆస్తి ఎక్కడ ఉందో ఆధారాలు చూపాలని నిలదీశారు. ఆలయ నిర్వహణ చేసే అమ్మ ఇటీవల వయస్సు రీత్యా మృతి చెందారని, సాధారణ మరణమని తెలిసినా బిజెపి నాయకులు అనుమానాలు ఉన్నాయని అధికారులకు ఫిర్యాదు చేయడం, ధర్నాలు చేయడం సమంజసం కాదని తెలిపారు. అధికారం ఉందని లేనిపోని వివాదాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఎవరి మాటలో విని పోలీసులు దేవాలయం పరిసరాల్లోకి రావడం భక్తుల మనోభావాలను దెబ్బతీసినట్లేనని తెలిపారు. ఆమె మరణంపై ఎవరైనా వ్యక్తిగత ఫిర్యాదు చేశారా అని, అనవసరంగా రాద్ధాంతం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పురవాసులు విట్టా రమేష్, దిలీప్ ధోకా, దేవిశెట్టి ప్రకాష్, గిడ్డి మల్లి, ప్రతాప్ స్వామి, బసవన్న గౌడ్, మల్లికార్జున రెడ్డి ఉన్నారు.

ఏడాది తిరగక ముందే..!

- దుర్భరంగా రోడ్లు...
- తీరని ప్రజల కష్టాలు

ప్రజాశక్తి - నందవరం

కూటమి ప్రభుత్వం వేసిన రోడ్డు, పూడ్చిన గుంతలు సంవత్సరం తిరగకముందే దుర్భరంగా మారాయి. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజలకు ఈ రోడ్డుపై ప్రయాణ కష్టాలు మాత్రం తప్పడం లేదు. హైవే నిర్మాణం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ముగతి గ్రామం నుంచి నాగలదిన్నె వెళ్లే రోడ్డుపై ప్రయాణం ప్రజలకు ఇబ్బంది కలిగిస్తోంది. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. నెలకు కనీసం రెండు, మూడు ప్రమాదాలైనా చోటు చేసుకుంటున్నాయి. గత కొన్నేళ్లుగా ప్రమాదాలు జరిగి పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. చాలామంది క్షతగాత్రులుగా మారారు. ఇన్ని ప్రమాదాలు జరిగినా ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయి. గత వైసిపి ప్రభుత్వ పాలనలో కనీసం పిడికెడు మట్టి కూడా వేయలేకపోయింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రోడ్డుపై ఏర్పడిన గుంతలను తూతూమంత్రంగా పూడ్చింది. కొన్ని గుంతలు నెలలు తిరగక ముందే మునుపటిలా తయారయ్యాయి. చాలా ప్రదేశాల్లో ప్రమాదకరంగా కొత్త గుంతలు ఏర్పడ్డాయి. నందవరం పోలీసు స్టేషన్ ఎదురుగా రోడ్డు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టింది. ఆ రోడ్డు నిర్మాణం చేపట్టి కనీసం 10 నెలలు కూడా కాలేదు. అప్పుడే ధ్వంసమైంది. ఆ ప్రదేశంలో పోలీసు స్టేషన్, బ్యాంకు, సొసైటీ, మండల పరిషత్ కార్యాలయం, స్త్రీ శక్తి భవనం, తహశీల్దార్ కార్యాలయాలు ఉన్నాయి. ప్రజలు వారి అవసరాల నిమిత్తం కార్యాలయాల దగ్గరికి వెళ్లాలంటే బురదలో నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. చాలా సంవత్సరాలుగా అక్కడ పరిస్థితి అలానే ఉంది.

గుంతలు పడిన రోడ్డు

హైవే రోడ్డు నిర్మాణం చేపట్టాలి

- సిపిఎం నాయకులు ఎల్లేష్, నాగలదిన్నె గ్రామం

నాగలదిన్నె నుంచి ముగతి వరకు వెళ్లే రోడ్డుపై వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. వాహనాలు ప్రయాణించడానికి సరిపడే విధంగా రహదారి లేదు. రోడ్డు గుంతలు, ఇరువైపులా కోతకు గురైంది. నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వం స్పందించి హైవే రోడ్డును నిర్మించాలి.

మారని రోడ్డు దుస్థితి

- డి.ఎంకప్ప, ఆటో యూనియన్ అధ్యక్షులు, నందవరం గ్రామం

గత 20 సంవత్సరాలుగా ఈ రోడ్డుపై ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాం. అప్పటి నుంచి ఇప్పటి వరకు రోడ్డు దుస్థితి మారడం లేదు. గుంతలు, రోడ్డు చిన్నగా ఉండడం వల్ల రవాణా చాలా కష్టంగా మారింది. ప్రభుత్వం రోడ్డు నిర్మాణాన్ని చేపట్టి రవాణా కష్టాలను తీర్చాలి.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

- ఆర్అండ్బి అధికారి విజయ్ నరేష్

రోడ్డు నిర్మాణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వ అనుమతులు వచ్చిన వెంటనే రోడ్డు నిర్మాణాన్ని చేపడతాం. పోలీసు స్టేషన్ ఎదురుగా ఉన్న రోడ్డు దగ్గర డ్రైయినేజీ లేదు. నీరు నిలిచిపోవడంతో రోడ్డు పోయింది.

వైభవంగా కొల్లాపూరమ్మ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - చిప్పగిరి

నేమకల్లు గ్రామంలో గత మూడు రోజుల నుంచి ఒక పండగ, జాతర వాతావరణం నెలకొంది. రెండు రోజులుగా గ్రామంలో కొల్లాపూరమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపనకు ప్రత్యేక పూజలు, హోమాలు, గంగ పూజలు, బిల్లోన రామనాథ్ శాస్త్రి స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన జరిగే మూడో రోజు బుధవారం అమ్మవారికి వేకువజాము నుంచి బ్రహ్మ ముహూర్తంలో యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్టాపన, ప్రాంతఃకాల పూజ, దీక్ష, అభ్యవృద్ధిని హోమాలు, విగ్రహ ప్రాణ ప్రతిష్ట, బింబ కళాన్యాసం, మహా పూర్ణాహుతి, కక్ష జ్వాల, అమ్మవారి దర్శనం, మహా మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ వంటి హోమాలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట చేపట్టారు. అనంతరం గ్రామంలో ఆడపడుచులు ఇంట్లో ఒడి బియ్యం పెట్టుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. విగ్రహ ప్రతిష్టా పన సందర్భంగా మూడు రోజులుగా గ్రామ పెద్దలు, ప్రజలు అన్నదానం నిర్వహించారు.

కొల్లాపూరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే

కొల్లాపూరమ్మ అవ్వ విగ్రహ ప్రతిష్టాపన జరిగిన నేపథ్యంలో ఎమ్మెల్యే బి.విరుపాక్షి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి ప్రసాదం, ఆశీర్వాదాలు ఎమ్మెల్యేకు అందజేశారు. సర్పంచి ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

పింఛన్ల రద్దు అన్యాయం

- రైతు సంఘం

ప్రజాశక్తి - కౌతాళం

మంచానికి పరిమితమైనా, రెండు కళ్లు లేకపోయినా, కాళ్లు, చేతులు లేకపోయినా, అవయవాలు పని చేయకపోయినా పింఛన్లు రద్దు చేయడం అన్యాయమని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడారు. మండలంలో 129 మందికి పింఛన్లు తీసేయడం దుర్మార్గమని తెలిపారు. కూటమి ప్రభుత్వం వికలాంగులపై కోపం చూపించడం సరైంది కాదన్నారు. వికలాంగుల శాతం 100, 90 శాతం ఉన్నా పింఛన్లు తీసేశారని, వీరికి 20 ఏళ్ల క్రితం రూ.75 పింఛన్లు తీసుకున్న వికలాంగుల పింఛను సైతం తీసివేయడం దుర్మార్గమని విమర్శించారు. తీసేసిన పింఛన్లను తిరిగి ఇవ్వకపోతే రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులందర్నీ పోగు చేసి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

అనారోగ్యంతో విఆర్ఎ మృతి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని పెద్దతుంబలం విఆర్ఎ నాగరాజు బుధవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మట్టి ఖర్చుల నిమిత్తం తహశీల్దార్ రమేష్ బాధిత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందించారు. డిప్యూటీ తహశీల్దార్ బాబు, ఆర్ఐ లక్ష్మన్న, విఆర్ఒలు చిన్న ఈరన్న, విక్రం రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న అధికారులు

మాచాని సోమప్ప భవన్ ఏర్పాటు చేయాలి

- డాక్టర్ మాచాని సోమనాథ్, మాజీ కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్ర రాజధాని అమరావతిలో పద్మశ్రీ మాచాని సోమప్ప భవన్ ఏర్పాటు చేయాలని డాక్టర్ మాచాని సోమనాథ్, మాజీ కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ కోరారు. బుధవారం సోమనాథ్ స్వగృహంలో సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అమరావతిలో సోమప్ప భవన్ నిర్మాణంపై ఎంజి కుటుంబం నుంచే కాకుండా అన్ని పార్టీల మద్దతు ఇవ్వాలని కోరారు. సోమప్ప జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని, ఆయన సేవలకు గుర్తింపుగా ఉమ్మడి రాష్ట్రంలో చేనేత భవన్‌కు మాచాని సోమప్ప భవన్‌గా పేరుపెట్టారని తెలిపారు. అదే పేరును అమరావతిలో కొనసాగించాలని కోరారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేష్‌ను కలిసి విన్నవించాలని నిర్ణయించారు.

తెర్నేకల్ బ్యాంకు మేనేజర్‌గా హరిరాజు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు మేనేజర్‌గా చిత్తూరు జిల్లా ఎపిజిబి రీజినల్ ఆఫీస్ నుంచి బదిలీపై వచ్చిన హరిరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. సర్పంచి మొగతాల్ అరుణ్ కుమార్ శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడారు. రైతులకు సకాలంలో పంట రుణాలు, పొదుపు సంఘాలకు రుణాల మంజూరులో జాప్యం లేకుండా ఇవ్వాలన్నారు. ఎంపిపి భర్త లుముంబ, మాజీ ఎంపిటిసి కురువ ఈరన్న, ఉప్పర సంఘం అధ్యక్షులు గడ్డం నాగరాజు, ఎబిఎం చర్చి సంఘం పాస్టర్ సాదొక్ మోరిస్, గ్రామ పెద్దలు అడివెన్న, శ్యామ్సన్, ఏసేపు, మాదన్న, హుస్సేని, వెంకట రాముడు, క్రిస్టియన్ మైనార్టీ మండల అధ్యక్షులు పులి నరేష్, జై భీమ్ యువజన సంఘం జనరల్ సెక్రటరీ నల్లమల లక్ష్మన్న పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యం వల్లే పింఛన్లు పోయాయి

- ఎంపిడిఒ వద్ద బాధితుల ఆవేదన

ప్రజాశక్తి - మంత్రాలయం

వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తమకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పింఛన్లు రద్దయిపోయాయని బాధితులు ఎంపిడిఒ నూర్జహాన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఆమెను కలిసి ఇచ్చిన నోటీసులతో మళ్లీ దరఖాస్తు ఫారాలు అందజేశారు. తాను 14 ఏళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో వెన్నెముక పోగొట్టుకున్నట్లు చిలుకలడోణ గ్రామానికి చెందిన దాసరి రామలింగప్ప తెలిపారు. మంచానికే పరిమితమైన తనకు ఎద కింది భాగం నుంచి స్పర్శ కూడా లేదని, తనకు డాక్టర్ ఇచ్చిన సర్టిఫికెట్‌లో 78 శాతం ఇవ్వడం వల్ల రూ.15 వేలు రావాల్సి ఉండగా కేవలం రూ.6 వేలు ఇచ్చారని చెప్పారు. మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు వచ్చామని తెలిపారు. వంద శాతం మూగ, చెవుడు కలిగిన మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన యువకుడు వాల్మీకి పవన్ కుమార్, తల్లి కలుదేవకుంట సొసైటీ ఛైర్మన్ రాఘమ్మ ఎంపిడిఒను కలిసి మళ్లీ పింఛనుకు దరఖాస్తు చేసుకున్నారు. తుంగభద్ర గ్రామానికి చెందిన ఈడిగ రఘుకు కూడా మూగ చెవుడుతో వంద శాతం ఉన్నప్పటికీ 40 శాతానికి పైగా ఉందంటూ డాక్టర్లు సర్టిఫై చేయడం వల్ల పింఛను రద్దయిందని తోడుగా వచ్చిన వ్యక్తి తెలిపారు. బుద్ధిమాంద్యం ఉన్న చెట్నిహళ్లి గ్రామానికి చెందిన బోయ రామలింగమ్మకు 40 శాతానికి పైగా ఉందంటూ సర్టిఫై చేయడం వల్ల పింఛను రద్దయిందని తండ్రి బోయ తిక్కన్న ఆవేదన వ్యక్తం చేశారు. బూదూరు గ్రామానికి చెందిన ఆర్.మాణిక్యమ్మకు అంగవైకల్యం 40 శాతానికి కంటే తక్కువగా ఉందని సర్టిఫికెట్ డాక్టర్ ఇవ్వడం వల్ల పింఛను రాలేదని గగ్గోలు పెట్టారు. సచివాలయ వెల్ఫేర్ అధికారుల నుంచి నోటీసులు అందుకున్న పలువురు బాధితులు ఎంపిడిఒ కోసం కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తూ కనిపించారు. ఎంపిడిఒ రాగానే ఆమెను కలిసి మళ్లీ దరఖాస్తులు చేసుకున్నారు.

బాధితులు

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కౌతాళం

ఈనెల 15న ఫొటోగ్రాఫర్ హనుమంతు (చంటి) అనారోగ్యంతో మృతి చెందడంతో కుటుంబాన్ని ఆదుకోవాలని మండలానికి చెందిన ఫొటోగ్రాఫర్ మిత్రులు కలిసి ఆర్థిక సహాయాన్ని అందించారు. బుధవారం వారు మాట్లాడారు. మొదటి రోజున మట్టి ఖర్చులకు రూ.12 వేలు, బుధవారం రూ.24,702 మొత్తంగా ఇప్పటివరకు రూ.36,702 కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ఇందులో రూ.10 వేలు ఆదోని యూనియన్ వారు సహాయం చేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ఫొటోగ్రాఫర్ మిత్రులు

అంగన్వాడీ వేతనాలు పెంచాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి బి.గోవర్ధనమ్మ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుచరిత, భాగ్యలక్ష్మికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, గ్రాట్యుటీ జిఒలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల వేతనాలు పెంచడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని విద్యాశాఖ మంత్రి లోకేష్ వాగ్దానం చేశారని గుర్తు చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం గురువారం సిడిపిఒ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయా లని కోరారు. సిఐటియు నాయకులు గోవిందు, రాముడు, అంగన్వాడీ నాయకులు శైలజ, నాగలక్ష్మి, సునీత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అక్రమ నిల్వ ఉన్న ఎరువులు సీజ్

ప్రజాశక్తి - మంత్రాలయం

అనుమతుల్లేకుండా అక్రమంగా ఎరువులను నిల్వ ఉంచితే సీజ్ చేస్తామని, ఎరువుల దుకాణాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఎడిఎ మహ్మద్ ఖాద్రీ హెచ్చరించారు. బుధవారం మండలంలోని మాధవరం గ్రామంలోని బాలాజీ ఎంటర్‌ప్రైజెస్ ఎరువుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన ఎరువులను సీజ్ చేశారు. ఎఇఒ తిరుమల రెడ్డి, సిబ్బంది రాజేష్, విజయ్, సురేంద్రతో కలిసి తనిఖీ చేశారు. వివిధ కంపెనీలకు చెందిన 420 ఎరువుల బస్తాలను గుర్తించి కేసు నమోదు చేసి నివేదికను జెసికి పంపిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే రైతులకు అమ్మాలని, లేకపోతే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి

- స్థలాన్ని పరిశీలించిన దళిత నేతలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలో దళితులకు ఉపయోగపడేలా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని టిడిపి నాయకులు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటీ ఛైర్మన్ కదిరికోట ఆదెన్న తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. బుధవారం దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి నిధులు కేటాయించేలా ప్రతిపాదనలు పంపాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు అంబేద్కర్ భవన సాధన కమిటీ సభ్యులు విన్నవించారని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకుని భవన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కలెక్టర్‌కు ఉత్తర్వులు పంపారని తెలిపారు. ఆ ఉత్తర్వుల కాపీని దళిత సంఘాల నేతలు విలేకరులకు చూపించారు. స్థలం ఆక్రమణకు గురికాకుండా ఫెన్సింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అంబేద్కర్, జగ్జీవన్ రామ్‌ల పేరిట కమ్యూనిటీ హాలు నిర్మాణాలకు నిధులను నిలిపేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్‌కే దక్కిందని మండిపడ్డారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు జి.ఆనంద్ చైతన్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు గంజహళ్లి మహాదేవ్ మాదిగ, కెవిపిఎస్, వృత్తి చర్మకారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుమాల ఆంథోని, బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు రుద్రాక్షల పెద్దయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, మాల మహానాడు నాయకులు మాల ఉసేని, మాల సత్య, దళిత రచయితల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్, ఎరుకల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు ఎరుకల శివ సూర్యనారాయణ, విద్యా కమిటీ మాజీ ఛైర్మన్ రోజా ఆర్ట్స్ ఉసేని, కనకవీడు రాజు, కూలూరు ఇస్సాక్, పొనకలదిన్నె లక్ష్మన్న పాల్గొన్నారు.

జిఒ పత్రాలను చూపుతున్న దళిత సంఘ నేతలు

ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న ప్రజా సంఘాలు, పెన్షనర్లు

పింఛన్ల తొలగింపు దారుణం

- ప్రజాసంఘాలు, పెన్షనర్లు

ప్రజాశక్తి - కోసిగి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగి గతంలో పింఛను పొందుతున్న వికలాంగులు, ఇతర పింఛన్లను తొలగించడం దారుణమని ప్రజాసంఘాల నాయకులు, పెన్షనర్లు తెలపారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. 12 గంటలైనా ఎంపిడిఒ విధులకు హాజరు కాకపోవడంతో ప్రజాసంఘాల నాయకులు, పెన్షనర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిడిఒ వచ్చే వరకు ధర్నా విరమించకుండా కార్యాలయం ముందు అలాగే కూర్చున్నారు. ఎంపిడిఒ రాగా పెన్షనర్లు, ప్రజా సంఘాల నాయకులు కలిసి ఎంపిడిఒతో వాగ్వావాదానికి దిగారు. మండలంలో ఇప్పటివరకు 139 పింఛన్లను తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు. ధర్నా స్థలానికి పోలీసులు వచ్చి ఎంపిడిఒకు, ప్రజాసంఘాల నాయకులకు, వికలాంగులకు సర్ది చెప్పి ధర్నాను విరమింపజేశారు. సిపిఐ మండల కార్యదర్శి గోపాల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు దుర్గప్ప, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రాజు, వికలాంగుల సంఘం నాయకులు తాయన్న, రాజేష్, ఎఐవైఎఫ్ నాయకులు మహేష్ బాబు, ప్రతాప్, హనుమంతు పాల్గొన్నారు.

హెల్మెట్‌తో ప్రాణాలు కాపాడుకోండి : ఎస్ఐ

ప్రజాశక్తి - చిప్పగిరి

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని ఎస్ఐ ఎపి.శ్రీనివాసులు ద్విచక్ర వాహనదారులకు సూచించారు. బుధవారం చిప్పగిరి నుంచి గుంతకల్లు వెళ్లే రహదారిలో వాహనాలను తనిఖీ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్, సీటు బెల్టు వినియోగంపై అవగాహన కల్పించారు. శిక్షణ ఎస్ఐ రాజు కుళ్లాయప్ప, హెడ్ కానిస్టేబుల్ ఖాదర్‌వలీ, శంకర్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ़ इंडिया Union Bank of India A Government of India Undertaking

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, కర్నూలు. 4వ అంతస్తు, కెఎన్ ఐకాన్ షాపి, బెస్ట్‌ప్రైస్ వెనుక, బిర్లా కాంపౌండ్, కర్నూలు, ఆం.ప్ర-518002.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు మా శాఖల నందు బంగారు నగలు తాకట్టు పెట్టి అప్పు తీసుకున్నారు. అప్పు తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపినను బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది.29-08-2025, (శుక్రవారం), సా॥ 4-00 గం॥లకు** మా శాఖల ఆవరణలలో ఆ నగలు బహిరంగ వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి కూడా వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికీ మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖముగ చివరి సారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ అకౌంట్ నెం.	శాఖ / రుణగ్రస్థుని పేరు	స్థూల బరువు గ్రాములలో
కర్నూలు మెయిన్ (35460)		
354606630000461	టి.రమేష్	20.80

షరతులు: 1) వేలంలో పాల్గొనువారు రూ.5000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) ధరావతు చెల్లించవలెను. 2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావతు సొమ్ము పోగా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు గెలుపొందని వారికి ధరావతుసొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు మరియు నియమ నిబంధనలు మార్చుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) వేలంలో పాల్గొనువారు, వారి ఆధార్ మరియు పాన్‌కార్డు కాపీలను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేదీ: 20.08.2025, ప్రదేశం: కర్నూలు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతులను దగా చేస్తున్న వారిపై చర్యలేవి...?

-అధికారుల ప్రకటనలు మాటలకే పరిమితమా

ప్రజాశక్తి-పత్తికొండ

రైతులను దగా చేస్తున్న ఎరువుల దుకాణ యాజమాన్యాలపై చర్యలులేవి అని వ్యవసాయ అధికారులపై రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పత్తికొండ ఈశ్వర్ రెడ్డి భవనంలో పత్రికా విలేకరులతో రైతు సంఘం మండల కార్యదర్శి సిద్దయ్య గౌడ్ మాట్లాడుతూ రోజురోజుకు అధిక వర్షాల వల్ల పంటలు నాశనమవుతున్నాయని అన్నారు. ఎరువు దుకాణ యాజమాన్యాలు ఎరువులు, క్రిమిసంహారక మందులు ద్వారా రైతులను నిలువు దోపిడీ చేస్తున్నా వ్యవసాయ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసు కుంటామని చెప్పడం తప్ప స్పందిం చడం లేదని అన్నారు. ఎరువుల దుకాణాలు యాజమాన్యాలు ఇచ్చే మామూళ్ల మత్తులో వ్యవసాయ అధికారులు తూగుతున్నారని ఆరో పించారు. రైతులకు నకిలీ బిల్లు, నకిలీ పిచికారి మందుల , ఎరువులు అమ్మితే దుకాణాల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్న మాటలు మాటలకే పరిమితమా అని

ప్రశ్నించారు. పత్తికొండలో జిల్లా వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప చర్యలు లేవన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ ఫర్టిలైజర్ షాప్ యాజమాని రైతుకు ఎరువులు అమ్మి నకిలీ రసీదు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడం ఏమిటని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ఎరువు దుకాణాలను తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను కలుపుకొని ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి-మద్దికేర : జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మీ, డాక్టర్ రాగిణి ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి ,డాక్టర్ రాగిని మాట్లాడుతూ మలేరియా వ్యాప్తి ఆడ అనాఫిలిస్ అనే దోమ ద్వారా వ్యాపిస్తుందని సైంటిస్ట్ సర్ రోనాల్డ్ రాస్ ఆగస్టు 20న గుర్తించిన కారణంగా అదే రోజును వరల్డ్ మస్కిటో డే గా పాటించడం జరుగుతుందన్నారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని, దోమల ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, దోమల నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించాలని ప్రజలకు ఆరోగ్య విద్య అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్‌బాష, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ, ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్, ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హోమియోపతితో అలర్జీకి శాశ్వత పరిష్కారం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలో ఈద్గా ఎదురుగా ఉన్న స్కంద వ్యాపార్లో ఇటీవలే ప్రారంభించిన ఇంటర్నేషనల్ హోమియోపతి క్లినిక్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఎండి ఎలర్జీకి హోమియోపతి వైద్యంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రోగనిరోధక శక్తి బలహీన పడిపోతాయి మానసిక ఆందోళన ఎక్కువ కలిగి ఉండి చిన్నచిన్న వాతావరణ మార్పులకు ఆహార మార్పులకు శరీరం అతిగా స్పందించే తత్వాన్ని అలర్జీగా పరిగణిస్తారు. వీటిలో కొన్ని చర్మ ఎలర్జీ శ్వాసకోశ సంబంధించి అలర్జీఫుడ్, అలర్జీ మొదలుగా ఉంటాయి అలర్జీలను హోమియోపతి వైద్యంలో కన్స్టామరేషనల్ చికిత్సలు విధానంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. వివరాలను కోసం ఇంటర్నేషనల్ క్లాసిక్ హోమియోపతి స్కంద వ్యాపర్ ఫస్ట్ ఫ్లోర్ షాప్ నంబర్ 11 అండ్ 12 కర్నూలు సంప్రదించగలరు ఫోన్ నెంబర్ 9160004849 9160008833 ఫోన్ చేసి సూచనలు తీసుకోగలరు.

వెల్దుర్తిని కర్నూలు జిల్లాలోనే ఉంచాలి

టిడిపి ఆధ్వర్యంలో నేడు అన్ని పార్టీలతో నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి -వెల్దుర్తి

వెల్దుర్తి మండలాన్ని కర్నూలు జిల్లాలోనే ఉంచాలని టిడిపి జిల్లా నాయకుడు సుబ్బారాయుడు డిమాండ్ చేశారు. బుధవారం వెల్దుర్తి టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ బలరాంగౌడు, సింగిల్ విండో చైర్మన్ రమాకాంత్ రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. జిల్లాల పునర్విభజనలో భాగంగా వెల్దుర్తి మండలాన్ని కొత్తగా ఏర్పాటు చేయబోతున్న ఆదోని జిల్లాకు కలపవద్దని సూచించారు. కర్నూలు జిల్లాకు వెల్దుర్తి దగ్గరలో ఉన్నందున కర్నూలు జిల్లాలో వెల్దుర్తి మండలాన్ని ఉంచాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం అన్ని పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. మండలంలో ఉన్న అన్ని పార్టీల,

ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని జయప్రదం చేయాలనికోరారు. కార్యక్రమంలో రామళ్లకోట రామకృష్ణాచారి, తెలుగుయువత అధ్యక్షుడు సుధాకర్ గౌడు, బోగోలు సర్పంచు అమర్నాథ్ గౌడ్, కలగొట్ల సర్పంచు మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించండి

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కు వినతి

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మెన్ బుచ్చి రాంప్రసాద్‌ను కోరినట్లు రాష్ట్ర తెలుగు దేశం పార్టి బ్రాహ్మణ సాధికార కమిటి నాయకులు ఎన్.వెంకటరామరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు నిధులు కెటాయించి, మరలా అన్ని పథకాలను పునరుద్ధరించాలని, వచ్చెనెల 7న నంద్యాలలో జరిగే బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం,నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రావాలని చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. చైర్మన్ ను కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శి నగరడోణ సుధీర్, మారుతి, సత్యనారాయణ మూర్తి ఉన్నారు.

అధిక వర్షాల నుండి పంటలను కాపాడుకోవాలి

కషి విజ్ఞాన కేంద్ర అధికారులు

ప్రజాశక్తి-మద్దికేర

అధిక వర్షాల వల్ల పంట పొలాల్లో నీటిని డ్రెయినేజీ చానల్స్ ద్వారా బయటకు పంపే ఏర్పాట్లు చేసుకోవాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు రాఘవేంద్ర, సుజాత సూచించారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అధిక వర్షాలకు దెబ్బతిన్న రైతు పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం వలన దెబ్బతిన్న పంటలను కాపాడుటకు తగు సలహాలు సూచనలిచ్చారు. కంది పంటలో అధిక తేమను తట్టుకోవడానికి 500 మిల్లీమీటర్ల నానో డిఎపి 500ఎంఎల్ నానో యూరియా పిచికారి చేసుకోవాలని తెలిపారు. 500 గ్రాముల సిఒసిని మొక్కల వేర్లు తడిచేలాగా పిచికారీ చేసుకోవాలన్నారు. ఆముదం లో కాయకుళ్ళు తెగులు నివారణకు ఎంట్రాకల్ 500 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. పత్తిలో రసం పీల్చు పురుగుల నివారణకు ఫిప్రొనిల్

, ఇమిదాచేలోప్రిడ్ పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఒ యురవి, ఎఇఒ భోజరాజ్, విఎఎఆనంద్, వంశీ ఎంపిఇఒ హేమసుందర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆరుగురు చిన్నారుల మృతి హృదయాన్ని విషాదంతో నింపింది

- జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

ఆరుగురు చిన్నారులు ప్రమాదవశాత్తు మరణించడం హృదయం విషాదంతో నిండిపోయిందని తల్లిదండ్రుల శోకం వర్ణించలేనిదని కర్నూలు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అన్నారు. ఆస్పరి మండలం చిగిలి గ్రామంలో జరిగిన ఘటనకు మనసెంతో ఆవేదనతో నిండిపోయింది అని అన్నారు. ఆ చిన్నారుల ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని సంతాపం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలోని చిగిలి గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు శశికుమార్, సాయి, సాయి కిరణ్, భీమ, వీరేంద్ర, మెహబూబ్‌లు నీటి ట్యాంక్ వద్ద ఆడుకుంటూ మునిగి ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. అతి పిన్న వయసులోనే భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉన్న ఈ చిన్నారుల మృతి కుటుంబాలకు భరించలేని దుఃఖాన్ని మిగిల్చిందని, ఈ ఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూ ఆయన మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో యూరియా పంపిణీ సక్రమంగా జరిగేలా తహసీల్దార్లు చర్యలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు. బుధవారం ఉదయం సునయన ఆడిటోరియంలో రెవిన్యూ అధికారుల సమావేశంలో యూరియా పంపిణీ పై జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... మీ మండలాలలో రైతు సేవా కేంద్రాలలో, పాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు) ప్రైవేటు ఎరువు ల దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రైవేటు దుకాణాలలో రెవెన్యూ సిబ్బందిని ఉంచి, రైతులకు యూరియా అధిక ధరలకు కాకుండా నిబంధనల మేరకు ఉన్న ధరలకు మాత్రమే విక్రయించే విధంగా చర్యలు తీసుకోవాలని, లింకేజీ పెట్టి, ఇవి కొంటేనే యూరియా ఇస్తామన్న వారిపై కేసులు నమోదు చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్, ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారా, ఇతర ప్రాంతాలకు లేదా ఇతర రాష్ట్రాలకు రవాణా చేయబడుతుందా అన్న విషయాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కౌతాళం, పెద్ద కడుబూరు, హొళగుంద మండలాలలో యూరియా పంపిణీ పై వచ్చిన ప్రతికూల వార్తలపై కలెక్టర్ ఆయా మండలాల తహసీల్దార్లతో ఆరా తీశారు. ఈ అంశంపై నివేదికను పంపించాలని తహసీల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

22న అవగాహన సమావేశం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు ప్రధాన తపాలా సూపరిండెంట్ కార్యాలయంలో డిఎన్‌కె అవగాహన సమావేశం ఈనెల 22న మధ్యాహ్నం 3.00 గంటలకు ఉంటుందని కర్నూలు తపాలా అధికారి జి. జనార్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసు కార్యాలయం ఆధ్వర్యంలో కర్నూలు, నంద్యాల, అనంతపురం, హిందూపురం జిల్లాలకు సంబంధించిన క్లస్టర్ మీటింగ్ జరగనున్నదని, విదేశాలకు తమ ఉత్పత్తులను,వస్తువులను ఎగుమతి చేయాలనుకునే చిన్న వ్యాపారులు, ఉత్పత్తిదారులు, ఐఇసిహోల్డర్లుకు ఇది ఒక మంచి అవకాశం అని పేర్కొన్నారు. తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేయాలనుకునే వారికి కావలసిన పూర్తి సహాయ సహకారాలు తపాలా శాఖ తరపున అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో నిపుణులు, ఎగుమతుల విధానాలను వివరించనున్నారని తెలిపారు. అందువల్ల అన్ని వ్యాపారవేత్తలు, చిన్న వ్యాపారులు , ఉత్పత్తిదారులు ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరై, తమ వ్యాపార అభివృద్ధికి తపాలా శాఖ అందిస్తున్న ఎగుమతి అవకాశాలను వినియోగించుకోవాలని జిల్లా తపాలా అధికారి పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ హచ్‌గరీబ్‌బాష 8919286405ను సంప్రదించాలన్నారు. ప్యాక్ పోస్ట్ ద్వారా కర్నూలు జిల్లా ప్రజలకు తమ ఉత్పత్తులను ప్రధాన కార్యాలయంలో పార్సెల్ ప్యాకింగ్ చేసుకొనే సౌకర్యం కూడా ఉందన్నారు.

భారతదేశ ఉన్నతిపై అవగాహన

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో భారతదేశ ఔన్నత్యంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్కృత అధ్యాపకులు శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశ ప్రత్యేకత, ఔన్యత్వంపై, రాష్ట్రాల మధ్య సాంసంస్కృతిక వైవిధ్యం, ఖండాల ప్రాముఖ్యత వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి పవన్ కుమార్, అధ్యాపకులు రామకృష్ణ, సోమేశ్, మల్లికార్జున, పటేల్, ఉల్గోజీ రావు తదితరులు పాల్గొన్నారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు.